క్లుప్తంగా

ప్రొసీడింగ్స్ అందజేత

చిన్నచింతకుంట: మండలంలోని ముచ్చింతల గ్రామంలో మహాలక్ష్మి పథకం లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్ సబ్సిడీకి సంబంధించిన ప్రొసీడింగ్స్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు గోవర్దన్‌రెడ్డి, కోట్ల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, మైపాల్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఒలింపిక్ అధ్యక్షుడికి సన్మానం

స్టేషన్ మహబూబ్‌నగర్: ఉమ్మడి జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన ఎన్పీ వెంకటేశ్‌ను గురువారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు చంద్రకుమార్‌గౌడ్, ఫహీం, ఫక్రు, వెంకటలక్ష్మి, అంతయ్య, అబుబకర్ పాల్గొన్నారు.

సత్యేశ్వరాశ్రమంలో అన్నదానం

జడ్చర్ల: మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సతీమణి శ్వేత జయంతిని పురస్కరించుకొని గురువారం సత్యేశ్వరాశ్రమంలో అన్నదానం చేశారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జడ్చర్ల ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. జెడ్పీ మాజీ వైస్‌చైర్మన్ యాదయ్య, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ సారిక, నాయకులు పర్వత్‌రెడ్డి, అంజిబాబు పాల్గొన్నారు.

వృద్ధులకు చీరల పంపిణీ

చిన్నచింతకుంట: మండలంలోని చిన్నవడ్డేమాన్‌లో గురువారం ఆకలి బువ్వ సేవా సమితి వ్యవస్థాపకుడు రాజేందర్ వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. తన కుమార్తె వర్షిత పుట్టిన రోజు సందర్భంగా వృద్ధులకు చీరలను పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహావిష్కరణ

మిడ్జిల్: మండలంలోని వస్పుల ఉన్నత పాఠశాలలో 1993–1994 బ్యాచ్ విద్యార్థులు ఏర్పాటుచేసిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహాన్ని గురువారం ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజు, ఎంపీడీఓ గీతాంజలి, ఎంఈఓ సుధాకర్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

కులం పేరుతో దూషిస్తే చర్యలు తప్పవు

హన్వాడ: ఎవరైనా కులం పేరుతో దూషిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని డీఎస్పీ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. మండలంలోని మునిమోక్షం బుడగ జంగాల కాలనీలో ఇటీవల ఇరు వర్గాలు భౌతిక దాడులకు పాల్పడిన ఘటనపై గురువారం విచారణ చేపట్టారు. కాలనీకి చెందిన ఖాసీం, అతడి కుటుంబీకులను కులం పేరుతో దూషిస్తూ.. దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు మేరకు విచారణ చేపట్టినట్లు తెలిపారు.

ఎమ్మెల్యేను కలిసిన పీఆర్టీయూ నాయకులు

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: పీఆర్టీయూ నూతన కార్యవర్గ సభ్యులు గురువారం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డిని కలిశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు మదన్‌మోహన్, కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, గట్టు వెంకట్‌రెడ్డి, గోపాల్‌నాయక్, అసోసియేట్ అధ్యక్షుడు బుచ్చారెడ్డి, జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

నవాబుపేట: లంబాడీ హక్కుల పోరాట సమితి మండల కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర కార్యదర్శి చందర్‌నాయక్ తెలిపారు. అధ్యక్షుడిగా సంతోష్ నాయక్, గౌరవాధ్యక్షుడిగా శంకర్‌నాయక్, ఉపాధ్యక్షులుగా రాంచందర్, సేవ్యానాయక్, ప్రధాన కార్యదర్శిగా మంగ్యానాయక్, కార్యదర్శులుగా గోవింద్ నాయక్, వినోద్, సక్రియా నాయక్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు.

యువతి అదృశ్యం

రాజాపూర్: మండలంలోని కుత్నేపల్లి బోడగుటతండాలో యువతి అదృశ్యమైన ఘటనపై గురువారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రవి తెలిపారు. కోయిల్‌కొండ మండలం చింతల్‌కుంట తండాకు చెందిన యువతి ఇటీవల తన సోదరి స్వగ్రామమైన బోడగుట్టతండాకు వచ్చింది. బుధవారం తండాలోని కిరాణా షాపునకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు గాలించినా ఆచూకీ లభించలేదు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మరో ఇద్దరు మహిళలు..

భూత్పూర్: మూసాపేట మండలంలోని జానంపేటకు చెందిన స్వాతి, అడ్డాకుల మండలం పొన్నకల్‌కు చెందిన మాధవి అదృశ్యమైనట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. వారి కోసం కుటుంబ సభ్యులు వెతికినప్పటికీ ఫలితం లేకపోయిందని పేర్కొన్నారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.



జిల్లా జనరల్ ఆస్పత్రిలో..



చాకలి ఐలమ్మకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



ప్రజాసంఘాల ఆధ్వర్యంలో..

ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

సాక్షి నెట్‌వర్క్: వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని గురువారం జిల్లా కేంద్రంలోని ఐలమ్మ చౌరస్తాలో వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ వీరగాథలు, సాహసోపేత చర్యలను తెలంగాణలోని ప్రతి ఇంట్లో వినిపించే విధంగా తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఐలమ్మ చూపిన బాటలో నడుస్తూ.. మహిళలను శక్తిమంతులుగా చేయడానికి రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. అదేవిధంగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఒలింపిక్స్ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎన్పీ వెంకటేశ్, మార్కెట్ కమిటీ చైర్మన్ అనిత, వైస్‌చైర్మన్ విజయ్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

- జిల్లా జనరల్ ఆస్పత్రిలో వైద్యులతో కలిసి సూపరింటెండెంట్ సంపత్‌కుమార్ సింగ్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా జైలులో సూపరింటెండెంట్ వెంకటేశం ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు.
- బీజేపీ పాలమూరు శాఖ తెలంగాణ చౌరస్తాలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి కార్యదర్శి రమేష్, పాండురంగారెడ్డి పాల్గొన్నారు.
- పీయూలో ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి, కంట్రోలర్ రాజ్‌కుమార్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.
- ఆధిపత్య వర్గాల పెత్తందారి విధానాలకు వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ ప్రజల అస్థిత్వాన్ని కాపాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీనివాస్‌సాగర్ అన్నారు. జిల్లా కేంద్రంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.
- వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తిని కమ్యూనిస్టులు కొనసాగిస్తున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రాములు అన్నారు. సీపీఎం జిల్లా కార్యాలయంలో కిల్లెగోపాల్, నల్లవెల్లి కురుమూర్తిలతో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఐ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి జిల్లా కార్యదర్శి బాలకిషన్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ వెంకటయ్య ముడా జీ చైర్మన్ గంజి వెంకన్న, పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజ్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.
- జడ్చర్ల పట్టణంతో పాటు గండేడ్, మహమ్మదాబాద్, నవాబుపేట, దేవరకద్ర, అడ్డాకుల, భూత్పూర్ తదితర మండలాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు.



జిల్లా కేంద్రంలో ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వీరనారి చాకలి ఐలమ్మ



ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్ క్రైం: తెలంగాణలో జాతిపరమైన విముక్తి పోరాటంలో ప్రముఖంగా నిలిచిన మహిళా నాయకురాలు చాకలి ఐలమ్మ అని ఎస్పీ డి.జానకి అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం, జమీందారి వ్యవస్థ, నిర్బంధ విధానాలకు వ్యతిరేకంగా ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకమని అన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు రాములు, సురేష్‌కుమార్, డీఎస్పీలు రమణారెడ్డి, శ్రీనివాసులు, సుదర్శన్, ఎస్బీ సీఐ శివకుమార్, ఆర్ఐ కృష్ణయ్య పాల్గొన్నారు.

గుండెనొప్పి అంటూ స్పృహ తప్పిన విద్యార్థిని

సీపీఆర్ చేసిన ఉపాధ్యాయులు



విద్యార్థిని రేణుక

గండేడ్: గుండెనొప్పి అంటూ ఓ విద్యార్థిని స్పృహతప్పి పడిపోయింది. వెంటనే స్పందించిన ఉపాధ్యాయులు సీపీఆర్ చేసి, ఆస్పత్రికి సకాలంలో తరలించడంతో ప్రాణాపాయం తప్పింది. వివరాల్లోకి వెళ్తే.. గండేడ్‌కు చెందిన సాలేటి లక్ష్మయ్య కూతురు రేణుక అదే గ్రామంలోని పాఠశాలలో ఆరో తరగతి చదువుతోంది. గురువారం మధ్యాహ్నం తరగతి గదిలో అకస్మాత్తుగా గుండె నొప్పి అంటూ విద్యార్థిని రేణుక స్పృహతప్పి పడిపోయింది. ఉపాధ్యాయులు శ్యామల, అంజమ్మలు వెంటనే స్పందించి, విద్యార్థినికి సీపీఆర్ చేస్తూ ఆటోలో ఆస్పత్రికి బయలుదేరారు. స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి వెళ్లిన హెచ్ఎం చంద్రకాంత్‌కు విషయాన్ని తెలియజేయడంతో 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. మొకర్లాబాద్ వద్ద బాలికను అంబులెన్స్‌లో ఎక్కించి చికిత్స నిమిత్తం జిల్లా జనరల్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం విద్యార్థిని ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు.

రోడ్డు విస్తరణ పనుల పూర్తికి చర్యలు

జడ్చర్ల/మిడ్జిల్: జడ్చర్ల పట్టణంలోని సిగ్నల్‌గడ్డ రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేసే విధంగా కృషి చేస్తానని డీకే అరుణ అన్నారు. 167వ నంబర్ జాతీయ రహదారిపై సిగ్నల్‌గడ్డ గడ్డ వద్ద అసంపూర్తిగా నిలిచిపోయిన ఆర్వోబీ పనులను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. రోడ్డు విస్తరణ పనులు నాసిరకంగా, నత్తనడకన సాగుతున్నాయన్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. పనులను నాణ్యతగా సకాలంలో పూర్తయ్యేలా చర్యలు చేపడుతామని తెలిపారు.

- ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్వాసితులకు న్యాయం చేయాలని ఎంపీ డీకే అరుణ డిమాండ్ చేశారు. తక్కువ ధరలకు భూములను స్వాధీనం చేసుకున్నా.. ఇప్పటి వరకు పరిహారం ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. వెంటనే ఆర్‌అండ్‌ఆర్ పెంచడంతో పాటు భూ పరిహారం పెంపునకు ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు సాహితి, నాయకులు సామల నర్సింహులు, సీతారాం, కృష్ణయ్య, నాగరాజు, అమర్‌నాథ్‌గౌడ్ ఉన్నారు.



జడ్చర్ల సిగ్నల్‌గడ్డ వద్ద ఆర్వోబీ పనులను పరిశీలిస్తున్న ఎంపీ డీకే అరుణ

- క్రమశిక్షణ కలిగిన పార్టీ బీజేపీ అని ఎంపీ డీకే ఆరుణ అన్నారు. మిడ్జిల్‌లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలుపర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. అనంతరం కేజీబీవీ పాఠశాలను పరిశీలించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, బాలకృష్ణ, రాజేశ్వర్, సాహితీరెడ్డి, ,తిరుపతి, నరేందర్, జనార్దన్‌రెడ్డి, నర్సింహులు ఉన్నారు.

సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ పట్టణ కమిటీల ఏర్పాటు

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: ఉన్నతాధికారుల ఆదేశం మేరకు గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పట్టణ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ కమిటీ ఏర్పాటైంది. దీనికి చైర్మన్‌గా మున్సిపల్ కమిషనర్ డి.మహేశ్వర్‌రెడ్డి, సభ్యులుగా వన్ టౌన్ సీఐ అప్పయ్య, మెడికల్ ఆఫీసర్ మహ్మద్ అస్గర్ అలీ, సీడీపీఓ రాధిక, డీఎంసీ శివకుమార్‌గౌడ్ వ్యవహరిస్తారు. అనంతరం కమిటీ సభ్యులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. సమావేశంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ప్రసన్న, నాగేశ్వరి, అలివేల, ఎన్‌జీఓలు నాగభూషణం, అహ్మద్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

- 'స్వచ్ఛత హీ సేవ'లో భాగంగా గురువారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలోని కళాభారతి ప్రాంగణంలో సుమారు 200 మంది పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వివిధ వ్యాధులతో బాధపడుతున్న కొందరిని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ (జీజీహెచ్) కు రెఫర్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్‌అహ్మద్‌తో పాటు పలువురు కౌన్సిలర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు గురులింగం, వజ్రకుమార్‌రెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వైద్య శిబిరానికి హాజరైన మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు

మరో రెండు మండలాల్లో..

గండేడ్/మహమ్మదాబాద్: వయోవృద్ధుల సంరక్షణ కమిటీ గండేడ్ మండల చైర్మన్‌గా తహసీల్దార్ నాగలక్ష్మి, మహమ్మదాబాద్ మండల చైర్మన్‌గా తహసీల్దార్ తిరుపతయ్యతో పాటు ఇన్‌చార్జి ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి, ఎస్ఐ శేఖర్‌రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మల్లమ్మ, మెడికల్ ఆఫీసర్లు చంద్రశేఖర్, రహమత్, ఏపీఎంలు మరో ఇద్దరు సీనియర్ సిటిజన్‌లను కమిటీ సభ్యులుగా నియమించారు.

డెంగీ ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలి

నవాబుపేట: డెంగీ వ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యసిబ్బంది సూచించారు. మండలంలోని లింగన్నపల్లిలో డెంగీ కేసు నమోదు కావడంతో గురువారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పరిసరాల శుభ్రతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అనంతరం అనుమానితులకు రక్త పరీక్షలు చేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్, శరబలింగం, పుష్పలత, నర్సింగమ్మ, అంజమ్మ, కమలమ్మ పాల్గొన్నారు.

బోధన నైపుణ్యాలు మెరుగుపర్చుకోవాలి

కోయిల్‌కొండ: విద్యావిధానంలో వస్తున్న మార్పులను గమనిస్తూ.. ఉపాధ్యాయులు బోధన నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలని ఎంఈఓ వెంకటాజీ అన్నారు. కోయిల్‌కొండ ఉన్నత పాఠశాల జీహెచ్‌ఎంగా పనిచేస్తున్న వెంకటాజీ.. గురువారం మండల విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం పారుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశానికి హాజరై మాట్లాడారు. విద్యార్థులకు చదవడం, రాయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎఫ్ఎల్ఎన్ ద్వారా గుణాత్మకమైన విద్య అందించేందుకు ప్రత్యేక ప్రణాళికలను రూపొందించుకోవాలని తెలిపారు. అనంతరం నూతనంగా ఎంఈఓగా బాధ్యతలు చేపట్టిన వెంకటాజీని ఎంపీడీఓ కాళప్ప, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్, శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

విద్యుత్ సమస్య పరిష్కరించాలని ఆందోళన

మహమ్మదాబాద్: మండలంలోని ముందలి తండాలో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ గురువారం గిరిజనులు ఆందోళనకు దిగారు. వివరాల్లోకి వెళ్తే.. మూడు రోజుల క్రితం ముందలి తండాలో ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ విషయాన్ని సంబంధిత సిబ్బందికి తండావాసులు తెలియజేసినా పట్టించుకోలేదు. దీంతో గురువారం మహబూబ్‌నగర్ – చించోళి జాతీయ రహదారిపై ధర్నా చేపట్టారు. తమ సమస్యను పరిష్కరించే వరకు రోడ్డుపైనే ఉంటామని పట్టుబట్టారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ శేఖర్‌రెడ్డి అక్కడికి చేరుకొని తండావాసులకు నచ్చజెప్పారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కేఎం నారాయణ సైతం అక్కడికి చేరుకొని విద్యుత్‌శాఖ అధికారులతో మాట్లాడారు. వెంటనే ట్రాన్స్‌ఫార్మర్లకు మరమ్మతు చేయిస్తామని హామీ ఇవ్వడంతో తండావాసులు ఆందోళన విరమించారు.

పెద్దగుట్ట ఆలయంలో హుండీ లెక్కింపు

జడ్చర్ల టౌన్: బాదేపల్లి పెద్దగుట్టపై ఉన్న శ్రీరంగనాయక స్వామి ఆలయం హుండీని గురువారం లెక్కించారు. శ్రావణమాస ఉత్సవాల సందర్భంగా భక్తులు సమర్పించిన కానుకలను ఆలయ పరిరక్షణ కమిటీ కన్వీనర్ కాల్వ రాంరెడ్డి ఆధ్వర్యంలో లెక్కించగా.. రూ. 89,225 ఆదాయం వచ్చింది. తైబజారు వేలం ద్వారా రూ. 79 వేల ఆదాయం వచ్చిందని కన్వీనర్ తెలిపారు. వచ్చిన ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి ఖర్చు చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో భక్తులు పి.మురళి, రాధిక, విక్కి, కృష్ణయ్య, జంగమయ్య పాల్గొన్నారు.

దొంగకు దేహశుద్ధి

మిడ్జిల్: బీహార్‌కు చెందిన వలస కూలీలు స్థానిక తహసీల్దార్ కార్యాలయం సమీపంలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారు. గుడిసెలో చార్జింగ్ పెట్టిన ఫోన్‌ను చోరీకి ప్రయత్నిస్తున్న మిడ్జిల్‌కు చెందిన రమేష్‌ను పట్టుకొని దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు అప్పగించారు. అతడి వద్ద బోరు మోటార్లకు సంబంధించిన కేబుల్ కూడా లభించిందని.. అతడిపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ శివనాగేశ్వర్ నాయుడు తెలిపారు.

పరిసరాల శుభ్రతతో వ్యాధులు దూరం

భూత్పూర్: పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే వ్యాధులు దరిచేరవని మున్సిపల్ కమిషనర్ సురేందర్‌రెడ్డి అన్నారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని 9వ వార్డులో స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. ప్రతి ఇంట్లో తడి, పొడి చెత్తను వేర్వేరుగా నిల్వచేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శంకర్ నాయక్, స్వచ్ఛ సర్వేక్షణ్ ఇన్‌చార్జి శివప్రసాద్, పాఠశాల కరస్పాండెంట్ వేదాంతం వెంకటయ్య, ప్రిన్సిపాల్ చాముండేశ్వరి, మహ్మది, సంధ్య పాల్గొన్నారు.

ఎక్కడబడితే అక్కడ చెత్త వేయొద్దు..

నవాబుపేట: గ్రామాల్లో ఎక్కడబడితే అక్కడ చెత్త వేయరాదని ఎంపీడీఓ జయరాంనాయక్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రధాన రోడ్డు పక్కన చెత్త వేయరాదంటూ రాయించారు. అన్ని గ్రామాల్లో చెత్త వేసే ప్రాంతాలను గుర్తించి, గ్రామస్తులకు అవగాహన కల్పించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.

ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

గండేడ్: గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లు ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఇన్‌చార్జీ ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి సూచించారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలో మల్టీపర్పస్ వర్కర్లకు వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. మెడికల్ ఆఫీసర్ చంద్రశేఖర్ కార్మికులకు పలు పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను అందజేశారు.



గండేడ్‌లో మల్టీపర్పస్ వర్కర్లకు పరీక్షలు చేస్తున్న మెడికల్ ఆఫీసర్ చంద్రశేఖర్

జాగ్రతలు పాటించాలి..

చిన్నచింతకుంట: పంచాయతీ కార్మికులు ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటించాలని ఎంపీడీఓ సురేందర్‌రెడ్డి అన్నారు. చిన్నచింతకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీఓ అనీల్‌కుమార్ పాల్గొన్నారు.

నాగారంలో వైద్యశిబిరం..

దేవరకద్ర: మండలంలోని నాగారంలో ప్రీతి ఫ్యూర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో ప్రత్యేక వైద్య నిపుణుల బృందం ప్రజలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు చంద్రమోహన్, రూప పాల్గొన్నారు.

విద్యార్థుల ఫిర్యాదుపై ఏఎంఓ విచారణ

జడ్చర్ల టౌన్: బాదేపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో గుడ్లు ఇవ్వడం లేదన్న ఫిర్యాదు మేరకు గురువారం ఏఎంఓ శ్రీనివాసులు విచారణ చేపట్టారు. భోజనంలో గుడు అందించడం లేదని పదోతరగతి విద్యార్థులు ఇటీవల కలెక్టర్‌కు లేఖ రాశారు. స్పందించిన కలెక్టర్.. విచారణ చేసి నివేదిక సమర్పించాలని డీఈఓను ఆదేశించారు. ఈ మేరకు ఏఎంఓ పాఠశాలకు చేరుకొని ఫిర్యాదు చేసిన విద్యార్థులతో వివరాలు సేకరించారు. గుడ్ల సమస్యతో పాటు మరికొన్ని సమస్యలను విద్యార్థులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఆయన వెంట హెచ్‌ఎం చంద్రకళ ఉన్నారు.



వివరాలు సేకరిస్తున్న ఏఎంఓ శ్రీనివాసులు

బస్సు కోసం రోడ్డెక్కిన విద్యార్థులు

దేవరకద్ర(అడ్డాకుల): పాఠశాల, కళాశాలల సమయానికి ఆర్టీసీ బస్సు నడపాలని డిమాండ్ చేస్తూ గురువారం అడ్డాకుల మండలం రాచాల గ్రామంలో విద్యార్థులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. రాచాల నుంచి జిల్లా కేంద్రానికి వెళ్లే బస్సును నందిపేట మీదుగా నడుపుతుండటంతో పాఠశాల, కళాశాలలకు సకాలంలో వెళ్లలేకపోతున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. నందిపేటకు వెళ్లే మార్గంలోని పొన్నకల్ చెరువు కట్టపై ప్రమాదకర మలుపు వద్ద విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. గతంలో మాదిరిగా రాచాల నుంచి నేరుగా మహబూబ్‌నగర్‌కు బస్సు నడపాలని డిమాండ్ చేశారు.



రాచాలలో ధర్నా చేస్తున్న విద్యార్థులు

విజేతలకు బహుమతుల ప్రదానం



విజేతలకు బహుమతులను అందజేస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

భూత్పూర్: అడ్డాకుల మండలం పొన్నకల్‌లో నిర్వహించిన మండలస్థాయి క్రీడా పోటీల విజేత జట్లకు గురువారం ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి బహుమతులను ప్రదానం చేశారు. అండర్–14 విభాగంలో ప్రాథమికోన్నత పాఠశాల తిమ్మాయిపల్లి తండాకు చెందిన నిఖిల్, విజయ్, ఎం.విజయ్, శివ, పి.శివకుమార్, మహేష్, మున్నా, రమేష్‌లు విజేతగా నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో ఎంఈఓ కురుమూర్తి, జీహెచ్‌ఎం ప్రసన్నకుమార్, హెచ్‌ఎంలు రామలింగం, బాల్‌రాజ్, శివకుమార్, పీఈటీలు రాజవర్ధన్‌రెడ్డి, సుచేతన్‌రెడ్డి, నాగమణి, మంజులతదితరులు పాల్గొన్నారు.

'పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి'

గండేడ్: ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని టీఎస్‌సీపీఎస్ ఈయూ మహబూబ్‌నగర్ ప్రధాన కార్యదర్శి చంద్రకాంత్ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని పలువురు ఉపాధ్యాయులు ర్యాలీగా వచ్చి తహసీల్దార్ నాగలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీపీఎస్ విధానంతో ప్రభుత్వ ఉద్యోగులకు నష్టం వాటిల్లుతుందన్నారు. ప్రభుత్వం స్పందించి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి , ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య, పీఆర్టీయూ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, యూటీఎఫ్ శ్రీనివాస్, పీఆర్టీయూ టీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొండయ్య, మోహన్‌రెడ్డి, కృష్ణయ్య, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.



తహసీల్దార్ నాగలక్ష్మికి వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు


బోయిన్‌పల్లిలో చోరీ

మిడ్జిల్: మండలంలోని బోయిన్‌పల్లికి చెందిన తర్నికల్ కృష్ణయ్య ఇంట్లో గురువారం చోరీ జరిగింది. గుర్తుతెలియని వ్యక్తులు కృష్ణయ్య ఇంటి తాళాన్ని పగులగొట్టి బీరువాలో ఉన్న రూ. 22 వేల నగదు చోరీ చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ శివ నాగేశ్వర్ నాయుడు తెలిపారు.

ఎస్పీని కలిసిన ట్రస్మా నాయకులు

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా ఎస్పీ జానకిని ట్రస్మా నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ప్రైవేటు పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలపై వారు ఎస్పీకి విన్నవించారు. కార్యక్రమంలో పీపీ బెక్కం జనార్దన్, ట్రస్మా అధ్యక్షుడు ప్రభాకర్ పాల్గొన్నారు.

విద్యార్థికి అభినందనలు



మహబూబ్‌నగర్ క్రీడలు: బీహార్‌లో గతనెల జరిగిన జాతీయస్థాయి గోగేమ్ టోర్నీలో స్థానిక న్యూరిషి ఉన్నత పాఠశాల విద్యార్థి పి.రాజేష్ ప్రతిభ చాటి రజత పతకం సాధించాడు. గురువారం విద్యార్థిని పాఠశాల డైరెక్టర్లతో పాటు ప్రిన్సిపాల్ వి.వెంకటరమణి, పీఈటీ కె.విష్ణుకాంత్‌గౌడ్ అభినందించారు.

శాస్త్రీయ పద్ధతిలో పరిశోధనలు జరగాలి



మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: శాస్త్రీయ పద్ధతిలో పరిశోధనలు జరగాలని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ప్రశాంతాత్మ అన్నారు. గురువారం పీయూలో ఎకనామిక్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ కార్యక్రమానికి హాజరై ప్రసంగించారు. శాస్త్రీయ పద్ధతులలో పరిశోధనలకు సంబంధించి డేటా సేకరణ, ద్వితీయ సేకరణ విధానాల్లో ఖచ్చితత్వం ఉండాలన్నారు. క్రమపద్ధతిలో శ్యాంపిల్స్ సేకరణ, ప్రశ్నోత్తరాల సేకరణలో జాగ్రత్తలు పాటించడం వల్ల ఖచ్చితమైన సమాచారం వస్తుందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ మహిళా యూనివర్సిటీ అధ్యాపకురాలు సబీహా షరీఫ్, కంట్రోలర్ రాజ్‌కుమార్, లైబ్రరీ కోఆర్డినేటర్ అనురాధ, కన్వీనర్ జిమ్మ కార్తన్, వెంకటరాఘవేందర్, శివలింగం ఉన్నారు.